GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 289 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం : జూన్-09-2024 | పేజీలు : 3

## రామోజీ మృతి పట్ల రాష్ట్రపతి సంతాపం..

**టి మీడియా,జూన్ 8,హైదరాబాద్:**



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్)లో సంతాపం ప్రకటించారు. "రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన సృజనాత్మక వ్యాపారవేత్త ఆయన. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్ర వేశారు. పద్మవిభూషణ్ సత్కారం అందుకున్నారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి" అని రాష్ట్రపతి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## మీడియా దిగ్గజం ఈనాడు

# రామోజీ రావు ఇక లేరు

### నేడు అంత్యక్రియలు



### అంతిమ చూపు కు తరలి వచ్చిన అశేష జనం

### రాష్ట్ర పతి, ప్రధానితో పాటు పలువురు సంతాపం

**టి మీడియా,జూన్ 8,హైదరాబాద్ బ్యూరో :**

కమ్యూనిస్ట్ గా జీవనప్రస్థానం ప్రారంభించి, సుందరయ్య, చంద్ర రాజేశ్వరరా వు అడుగు జాడల్లో నడిచి.తుది శ్వాశ విడిచే వరకు, ఎ స్థాయి లో ఉన్న ఆదే నిబద్ధత కోన సాగించిన మీడియా దిగ్గజం ఈ నాడు రామోజీ రావు (87)ఇక లేరు.శనివారం తెల్ల వారు జామున హైదరాబాద్ లోని ప్రైవెట్ అస్పత్రి లో కన్నుముశారు.





### రామోజీరావు ప్రస్థానం ఇలా...

**కృష్ణా :** కృష్ణా జిల్లా పెదపారపూడి గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో 1936 నవంబర్16 న చెరుకూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. ఆయనకు రాజ్యలక్ష్మీ, రంగనాయకమ్మ అనే ఇద్దరు అక్కయ్యలు ఉన్నారు.1947లో గుడివాడ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతిలో చేరి 1951 వరకు సిక్స్ ఫాం వరకు చదివారు. గుడివాడ కళాశాలలో ఇంటర్మీడియట్, బీఎస్సీ పూర్తి చేశారు. అనంతరం దిల్లీలోని ఓ యాడ్ ఏజన్సీలో ఆర్టిస్ట్‌గా చేరారు.

19.08.1961లో తాతినేని రమాదేవితో వివాహం.1962లో హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.,1962 అక్టోబరులో మార్గదర్శి చిట్‌ఫండ్ స్థాపన.1965లో కిరణ్ యాడ్స్ ప్రారంభం.1967-1969 వరకు ఖమ్మంలో వసుంధర ఫెర్టిలైజర్స్ పేరుతో ఎరువుల వ్యాపారం.1969లో అన్నదాత పత్రికను ప్రారంభించా1970లో ఇమేజస్ అవుట్‌డోర్ అడ్వర్టయిజింగ్ ఏజన్సీ ప్రారంభం1972-1973 విశాఖలో డాల్ఫిన్ హౌటల్ నిర్మాణానికి శ్రీకారం.21.06.1980లో త్రీస్టార్ హౌటల్‌గా డాల్ఫిన్ ప్రారంభం.10.08.1974లో విశాఖ 'ఈనాడు' దిన పత్రిక ప్రారంభం.12.08.1974లో మార్గదర్శి మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం.1975 డిసెంబరు 17న 'ఈనాడు' హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది.03.10.1976లో సినీ ప్రేమికుల కోసం 'సితార' పత్రికను ప్రారంభించారు.ఫిబ్రవరి 1978లో 'చతుర', 'విపుల' మాస పత్రికల ప్రారంభం.09.02.1980లో 'ప్రియా ఫుడ్స్' ప్రారంభం.02.03.1983లో 'ఉషాకిరణ్ మూవీస్' సంస్థ ఏర్పాటు.1990లో 'ఈనాడు జర్నలిజం స్కూలు' ప్రారంభం.1992-1993లో సారాపై సమరం. మద్యంపై నిషేధ ఉత్తర్వులు వచ్చేదాకా పోరు.1996లో ప్రపంచలోనే అతిపెద్ద చిత్రనగరి 'రామోజీ ఫిల్మ్ సిటీ' స్థాపన27.01.2002లో 'ఈటీవీ' ఆధ్వర్యంలో ఆరు ప్రాంతీయ ఛానళ్ల ప్రారంభం.20.06.2002లో 'రమాదేవి పబ్లిక్ స్కూల్' ప్రారంభం.14.04.2008లో సమాచార చట్టం కోసం 'ముందడుగు'25.12.2014లో ప్రధాని మోదీ 'స్వచ్ఛభారత్' కార్యక్రమ ప్రచార భాగస్వామిగా రామోజీరావును నామినేట్ చేశారు.

### 14.11.2015లో మరో నాలుగు ఈటీవీ ఛానళ్ల ఆరంభం

### ఏచూరి, బి.వి.రాఘవులు సంతాపం

**విజయవాడ :** ఈనాడు సంస్థలు, ప్రముఖ వ్యాపారవేత్త రామోజీరావు మరణం బాధాకరమని సిపిఐ(యం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. రామోజీరావు తెలుగు మీడియా రంగానికి నూతన ఒరవడి దిద్దారని, పత్రికా విలువలు నిలబెట్టడంలో ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. సుందరయ్య, రాజేశ్వరరావు లాంటి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుల్ని రామోజీరావు ఎంతో అభిమానించేవారని తెలియజేశారు. రామోజీరావు మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి లోటని పేర్కొన్నారుప్రజాస్వామ్య పరిరక్షణకు అలుపెరుగని కృషి జస్టిస్ ఎన్వీ రమణ

**హైదరాబాద్ :** ఈనాడు, ఉషాకిరణ్ సంస్థల అధిపతి రామోజీరావు మృతి పట్ల భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి , జస్టిస్ ఎన్వీ రమణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల కోసం అలుపెరుగని యోధుడిలా పనిచేసిన పోరాట యోధుడని కొనియాడారు.నేడు ప్రజాస్వామ్య విజయాన్ని చూసి, ఆనందించి, స్వర్గస్తులయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ప్రజా జీవితంలో రామోజీ వ్యవస్థలు భాగస్వామ్యమయ్యాయని వెల్లడించారు. ఆయన మరణం విచారకరమని అన్నారు. సంతాపం తెలిపిన జర్నలిస్టు సంఘాలు

రామోజీరావు మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ ( ఎన్ఏజే ) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్కే పాండే, ఎన్ కొండయ్య ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బీజేఏ) కన్వీనర్లు వి శ్రీనివాసరావు, కే మునిరాజు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మీడియాలో కొత్త ఒరవడి సఅష్టించి సాహితీ రంగానికి ఎనలేని సేవ చేసిన రామోజీరావు మరణం విచారకరమన్నారు. తెలుగు భాషకు రామోజీరావు అమోఘమైన సేవ చేశారని చెప్పారు. వాడుక భాషను వినియోగంలోకి తీసుకురావడంలో కీలక భూమి పోషించడం ద్వారా ఆ పత్రికలను పాఠకులకు చేరువచేసి పెద్ద సంఖ్యలో పాఠకులను తయారు చేసిన ఘనత రామోజీరావుదేనన్నారు. ఎన్ఏజే, ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేఏలు రామోజీరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి.

## మోడీకి సీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్..

### ప్రజలు బీజేపీని ఆదరించలేదు

**టీ మీడియా, జూన్ 8,ఢిల్లీ :**



ఎన్డీఏ ముఖ్యనేతలు, ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆయన ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లగా.. జాతీయ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు అయిందని, అయితే అనతికాలంలోనే రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఘాటుగా స్పందించారు. మహారాష్ట్ర, యూపీలో బీజేపీ అధికారంలో ఉన్నా.. ఎంపీ ఎన్నికల్లో అక్కడ ప్రజలు బీజేపీని అదరించలేదన్నారు. అయితే తెలంగాణలో గతంలో 4 ఎంపీ స్థానాలు ఉంటే, 8కి చేరుకున్నారని.. 3 ఎమ్మెల్యేల నుంచి 8కి చేరుకున్నారని గుర్తుచేశారు. మాకు 64 అసెంబ్లీ స్థానాలు రాగా.. ఉపఎన్నికలో గెలుపుతో 65కు మా బలం చేరిందన్నారు. పూర్తి మెజార్టీ సాధించని ప్రధాని మోడీ బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలన్నారు. మీ నేతలు మీకు తప్పుడు అంకెలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ సారి మోడీ గ్యారంటీ యొక్క వారంటీ ఖతం అయిందని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు.

## నేడు మోడి ప్రమాణస్వీకారం

### ఢిల్లీలో హై అలర్ట్




**టీ మీడియా, జూన్ 8,న్యూఢిల్లీ :**

దేశ ప్రధానిగా నరేంద్ర మోడి మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రేపు సాయంత్రం 7 గంటల 15 నిముషాలకు మోడితోపాటు కేంద్ర మంత్రివర్గంలో మరికొందరు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మోడి స్వీకారోత్సవం సందర్భంగా ఆదివారం ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించారు. అయిదు కంపెనీల పారామిలటరీ సిబ్బంది, ఎన్ఎస్‌జీ కమాండోలు, డ్రోన్‌లు, స్నిపర్‌లతో కట్టుదిట్టమైన భద్రత సిబ్బందిని మోహరించనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో మోడి ప్రమాణ స్వీకారం జరగనున్న వేళ .. ప్రాంగణం లోపల, వెలుపల మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక ఆయుధాలు, వ్యూహాలు, ఎన్ఎస్‌జి నుంచి కమాండోలు ఈవెంట్ రోజున రాష్ట్రపతి ఇంటి చుట్టూ, వివిధ వ్యూహాత్మక ప్రదేశాల చుట్టూ మోహరిస్తారు. ఐదు కంపెనీల పారామిలటరీ, ఢిల్లీ సాయుధ పోలీసు (డిఎపి) జవాన్లతో సహా దాదాపు 2500 మంది పోలీసు సిబ్బందిని రాష్ట్రపతి భవన్ చుట్టూ మోహరించనున్నారు. ఈ కార్యక్రమానికి సార్క్ (సౌత్ ఆసియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కోఆపరేషన్) దేశాల నుంచి ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో %% గత సంవత్సరం జీ20 శిఖరాగ్ర సమావేశానికి ఏర్పాటు చేసిన భద్రతనే అధికారులు కల్పించనున్నారు. ప్రమాణస్వీకారానికి హాజరయ్యే ప్రముఖులకు వారి హెూటళ్ల నుంచి వేదిక వద్దకు, తిరిగి వెళ్లేందుకు నిర్దేశిత మార్గాలను కూడా ఏర్పాటు చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీలో నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించారు. జూన్ 9, 10 తేదీల్లో రెండు రోజుల పాటు ఆంక్షలు విధించారు. ఢిల్లీలో ఎలాంటి డ్రోన్, పారాగ్లైడింగ్, పారాజంపింగ్, రిమోట్ ఆపరేట్ చేసే ఏ రకమైన పరికరాలపైనా నిషేధం విధించారు.

## హింసాత్మక ప్రదేశ్ గా మారింది

### మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి




**టీ మీడియా, జూన్ 8,అమరావతి :**

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులపై మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోంది.. కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారు అని వాపోయారు. దీనిపై గవర్నర్ జోక్యం చేసుకుని.. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై స్పందించాలని కోరారు.రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చింది. టీడీపీ యథేచ్ఛదాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయి. యంత్రాంగం మొత్తం నిర్వీర్యం అయిపోయింది. వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణే లేకుండా పోయింది. ఉన్నత చదవులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గడచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతులన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఈ ఘటనలపై రాష్ట్ర గౌరవ గవర్నర్ జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను" అని ట్విట్టర్‌లో జగన్ పేర్కొన్నారు.

## లోక్‌సభలో ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీ

### సిడబ్ల్యూసీ తీర్మానం



**టి మీడియా, జూన్ 8,న్యూఢిల్లీ :**

లోక్‌సభలో ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీని నియమించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసింది. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టాలని సిడబ్ల్యుసి ఏకగ్రీవంగా ప్రతిపాదిం చినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత కె.సి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన కృషిని సిడబ్ల్యుసి తీర్మానం కొనియాడింది. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్రలు మన దేశ రాజకీయాల్లో చారిత్రాత్మక మలుపులు, ఆశలను రేకెత్తించాయి. ఈ యాత్రల వల్లే లక్షలాది మంది కార్యకర్తలు, కోట్లాది మంది ఓటర్లపై కాంగ్రెస్ విశ్వాసం కల్పించాయి. పంచ్‌న్యాయ-పచ్చీస్ హామీ కార్యక్రమం ఎన్నికల ప్రచారంలో అత్యంత శక్తివంతంగా మారింది' అని ఈ తీర్మానం తెలిపింది., ఈరోజు జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియగాంధీ, కాంగ్రెస్ నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, డి.కె శివకుమార్, రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని కాపాడాలి

### మట్టి దందా కోసం కమీషన్ల కోసం రోడ్డును పైకి లేపిన ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు.

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆవరణంలో అవసరం లేకున్నా చెట్లు కొట్టి రోడ్డును పైకి లేపిన ఒక అక్రమార్కుడు. మట్టి దందా కోసం, కమీషన్ల కోసం రోడ్డును పైకి లేపి గ్రౌండ్ ను పాడు లేపిన ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు. రోడ్డు ఎర్త్ వర్క్ చేసిన ఒక ప్రజాప్రతినిధి అవినీతే నీరు నిలవడానికి ప్రధాన కారణం. ఆ ప్రజా ప్రతినిధి అవినీతి డబ్బులతోనే తన స్థాయి పెంచుకున్నాడు అని ఉదయం వాకింగ్ కి వచ్చే ప్రజలు అనుకుంటూన్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వానకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం చిన్న చిత్తడి వానకే నీరు నిలచి వాకింగ్ చేయడానికి వీలు లేకుండా తయారైంది. ఇంతకు ముందు భారీ వర్షాలు వచ్చినా కూడా ఒక్క చినుకు కూడా నిలువ లేదు. కానీ ఒక అక్రమార్కుడు మట్టి దందా చేస్తూ రోడ్డు ఎర్త్ వర్క్ ను కాంట్రాక్టర్ కు కాకుండా తానే చేసి లక్షల్లో డబ్బులు బిల్ చేసుకున్నాడు. దానితో కాంట్రాక్టర్ రోడ్డు వేసినా ఫలితం లేకుండా పోయింది. దీనికి బాధ్యత అధికారులు వహించాలని, అక్కడ నిలిచిన నీరు నిలవడానికి అవినీతే కారణమని ఐక్యవేదిక పేర్కొంటుంది. కనుక జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అలాగే 8 నెలల క్రితం భవనానికి 22 కోట్ల నిధులు వచ్చినా పనులు కాకపోవడంతో భవనానికి ప్రమాదం ఏర్పడుతుందని వెంటనే టెండర్లు వేసి పనులు ప్రారంభించి భవనాన్ని కాపాడాలని ఐక్యవేదిక కోరుతుంది.

# మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాత్మక ఘటనలు

- **పోలీస్ స్థావరాలు, నివాసాలకు నిప్పు**

**టీ మీడియా, జూన్ 8,ఇంఫాల్/న్యూఢిల్లీ :**
మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మణిపూర్‌లోని జిర్‌బమ్ జిల్లాలో కొందరు అనుమానిత తిరుగుబాటుదారులు దుండగులు పోలీస్ స్థావరాలపై దాడిచేయడంతో పాటు కొన్ని నివాసాలకు నిప్పు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. జిర్‌బమ్ జిల్లా పక్కనే ఉన్న బరాక్ నది నుండి మూడు నాలుగు బోట్లలో తిరుగుబాటుదారులు వచ్చినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో జిర్‌బమ్‌లోని ఛోటోబక్రాలోని దాడి ప్రారంభమైనట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. మొదట ఛోటోబక్రా పోలీస్ స్థావరంపై దాడి జరిగిందని, అనంతరం లాంటైఖునౌ, మోధుపూర్‌లలోని పోలీస్ స్థావరాలపై తిరుగుబాటుదారులు దాడి చేసినట్లు వెల్లడించారు. ఛోటోబక్రాకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న బోరోబక్రాలోని



పోలీస్ స్థావరంపై 2.30 గంటల ప్రాంతంలో దాడి జరిగినట్లు మరో పోలీస్ అధికారి తెలిపారు. అనుమానిత తిరుగుబాటుదారులు నది ఒడ్డున ఉన్న అనేక గ్రామాలపై కూడా దాడి చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. గ్రామాల్లోని పలు నివాసాలకు దుండగులు నిప్పుపెట్టిన అనంతరం డ్యాన్సులు చేస్తున్న దృశ్యాలు మీడియాలో కనిపించాయని అన్నారు. జిర్‌బమ్ పట్టణ శివారుల్లో నివసిస్తున్న 250 మంది మొయితీలను అస్సాం రైఫిల్స్ శుక్రవారం తరలించింది. గురువారం ఈ ప్రాంతానికి చెందిన 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్య చేశారంటూ మొయితీ కమ్యూనిటీ ఆరోపించింది. దీంతో తమకు రక్షణ కల్పించాలంటూ మొయితీలు శుక్రవారం ఆందోళన చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పలువురిని ఇక్కడి నుండి తరలించినట్లు అస్సాం రైఫిల్స్ పేర్కొన్నాయి.

## రామోజీరావు మృతి దేశానికి తీరని లోటు : కేరళ సిఎం

**టీ మీడియా, జూన్ 8,తిరువనంతపురం :**
ఈనాడు సంస్థలు, ప్రముఖ వ్యాపారవేత్త రామోజీరావు మృతి దేశానికి తీరని లోటని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. రామోజీరావు 'దార్శనికుడు' అని, మీడియా, చలన చిత్ర రంగాల్లో బలమైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయనలోని ఉత్సుకత, దూరదృష్టి, సంకల్పంతో ప్రవేశించిన ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేశారని, అందరికీ ఆదర్శంగా, ప్రేరణగా నిలిచారని అన్నారు.



మీడియాలో మాతృభాషల అభివృద్ధిలో అసమానమైన పాత్ర పోషించారని, చిత్ర పరిశ్రమలో ఆయన అందించిన సహకారం ఎనలేనిదని అన్నారు. కేరళలో వరదల సమయంలో రామోజీరావు అండగా నిలిచారని అన్నారు. ముఖ్యంగా వరదల అనంతరం పునర్నిర్మాణ చర్యల్లో సహకారం అందించారని చెప్పారు.

## వరద నీరు చేరకుండా చర్యలు తీసుకోండి

- **అధికారులకు సీఎస్ ఆదేశం**

**టి మీడియా,జూన్ 8,హైదరాబాద్ :**
భారీ వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ జామ్, వరద నీటి నిల్వ వంటి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆమె సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



డీజీపీ రవిగుప్తా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలు పాల్గన్నారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

# రామోజి రావు మృతి పట్ల సియం రేవంత్ సంతాపం

- **అధికార లంచనాలుతో అంత్యక్రియలకు ఆదేశాలు**

**టి మీడియా,జూన్ 8,హైదరాబాద్ :**
చెరుకూరి రామోజీరావు మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు. %శ్రీ%ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే రామోజీ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఫోన్ లో మాట్లాడారు. రామోజీ గారి అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి అక్కడ నుండే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలిచ్చారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు



గారికి దక్కుతుందని ఒక సందేశంలో పేర్కొన్నారు. రామోజీరావు గారు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా సీఎం కొనియాడారు. రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రిక నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడపడం, ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు గారు అని సీఎం అన్నారు. ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావు గారిని కలిసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అక్షర వీరుడు రామోజీరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రామోజీరావు పార్థివ దేహానికి మాజీ మంత్రి నివాళులు

**టీ మీడియా, జూన్ 8,హైదరాబాద్:**
రామోజీ ఫిల్మ్ సిటీలో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పార్థివ దేహానికి మాజీ మంత్రి హరీష్ రావు శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు తెలిపారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది అని అన్నారు. తెలుగు ప్రజలకే కాదు దేశానికి తీరని లోటు అని , కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



## చెత్త పన్ను వసూలు చేయవద్దని ఆదేశాలు..

**టి మీడియా,జూన్ 8,అమరావతి:**
నగరాలు, పట్టణాల్లో ఇళ్ల నుంచి చెత్త పన్ను వసూలు చేయవద్దని పట్టణ, నగరపాలక సంస్థలకు అధికారులు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. తదుపరి ఉత్తర్వులచ్చే వరకు వసూళ్లు నిలివేయాలన్నారం. అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నును రద్దు చేస్తామని ఎన్డీఏ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. చెత్త సేకరణ పేరుతో గత ప్రభుత్వం ఇళ్ల నుంచి నెలకు రూ.30 నుంచి రూ.150 చొప్పున వసూలు చేసిన సంగతి తెలిసిందే.





## టీచర్స్ సమస్యలపై వినతిపత్రం అందజేత

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
షాద్ నగర్, కల్వకుర్తికి 11 మండలాలకు చెందిన ప్రభుత్వ టీచర్స్ సమస్యలపై జిల్లెల చిన్నారెడ్డికి వినతిపత్రం అందించడం జరిగింది. టీచర్స్ బదిలీలు, పదోన్నతుల్లో షాద్ నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని 11 మండలాలకు చెందిన తమకు అన్యాయం జరుగుతోందని పలువురు టీచర్స్ శనివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డిని కలిసి సమస్యలను విన్నవించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 11 మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారని, టీచర్స్ బదిలీలు, పదోన్నతుల నుంచి రంగారెడ్డి జిల్లాను మినహాయించడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని టీచర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నత స్థాయిలో చర్చిస్తానని చిన్నారెడ్డి భరోసా ఇచ్చారు.



## చేపమందు ప్రసాదం పంపిణీ

- **నాంపల్లిలో పోటెత్తిన జనం**

**టీ మీడియా, జూన్ 8,హైదరాబాద్**
నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం చేపమందు ప్రసాదం పంపిణి ప్రారంభమైంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం శ్యాం ప్రసాద్, దానం నాగేందర్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి లతో కలిసి కార్యక్రమాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ప్రారంభించారు. ముందుగా చేప ప్రసాద పంపిణీ చేప ప్రసాదాన్ని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్నాథ్ గౌడ్, సోదరుడు గౌరీ శంకర్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేప మందును వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 150 సంవత్సరాలుగా చేప మందు పంపిణీ జరుగుతుందన్నారు. చాలా కాలంగా చేప మందు పంపిణీ విశ్వాసంతో ప్రజలు వేసుకుంటున్నారని తెలిపారు. అస్తమా, శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులు ఈ ఫిష్ మెడిసిన్ వేసుకుంటారని, వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ చేప ప్రసాదం కోసం ప్రజలు వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేప ప్రసాదం కోసం చేపలు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం రేపటి వరకు కొనసాగనుంది.

## జమ్ముకాశ్మీర్‌లో ప్రారంభమైన అసెంబ్లీ ఎన్నికల కసరత్తు

**టి మీడియా,జూన్ 8,శ్రీనగర్ :**
జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల కమిషన్ అసెంబ్లీ ఎన్నికల కసరత్తును అధికారికంగా ప్రారంభించింది. ఇసి కార్యదర్శి జయదేబ్ లాహిరి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. జమ్ము మరియు కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంత శాసన సభకు సాధారణ ఎన్నికల కోసం ఎన్నికల చిహ్నాల (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్ 1968లోని పారా 10బి కింద ఉమ్మడి గుర్తును కేటాయించాలన్న దరఖాస్తులను తక్షణమే ఆమోదించాలని కమిషన్ నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. జమ్ము కాశ్మీర్ ప్రజలు త్వరలో ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014లో జమ్ముకాశ్మీర్‌లో



చివరిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ముఫ్తీ మహ్మద్ సయీద్ నేతృత్వంలో బిజెపి, పిడిపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2016లో ముఫ్తీ మహ్మద్ సయీద్ మరణించడంతో ఆయన కుమార్తె మెహబూబా ముఫ్తీ సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. 2019 సంకీర్ణ ప్రభుత్వం నుండి బిజెపి వైదొలగడంతో ముఫ్తీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం గవర్నర్ పాలన తర్వాత రాష్ట్రపతి పాలన విధించింది. 2019లో మోడీ ప్రభుత్వం జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370, 35ఎ లను రద్దు చేయడంతో పాటు కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించింది. అప్పటి నుండి కేంద్రపాలిత ప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలో ఉంది.

## ఆరోగ్య సమాచార సేకరణకు అందరి సహకారం అవసరం

- **డాక్టర్ రామచంద్రరావు, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి**

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
జాతీయ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జాతీయ అసంక్రమిక వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద నిర్వహిస్తున్న స్క్రీనింగ్ లో భాగంగా వనపర్తి జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన 280134 మందికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు ( సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ) ఉచితంగా వారి ఆరోగ్య సమాచారానికి సంబంధించిన హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేసి జబ్బు ఉన్నవారికి నెలకు సరిపడిన మందులను అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రి యందు నిర్వహిస్తున్న ఎన్సిడి క్లినిక్ యందు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నది. ప్రస్తుతం నిర్వహిస్తున్న మూడో విడత కార్యక్రమం నందు



ఆరోగ్య సిబ్బంది ( ఆశా కార్యకర్తలు)ఇంటింటి సర్వే నిర్వహించి 30 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ కార్డులు ఆరోగ్య సమాచారం సేకరించడం జరుగుతున్నది . కాబట్టి ప్రజలందరూ మా ఆశా కార్యకర్తలు మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు సహకరించి వారు అడిగిన ఆరోగ్య సమాచారానికి సంబంధించిన వివరాలను అందించి ఆధార్ కార్డులు ఇవ్వగలరు. తర్వాత మీకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి అందుబాటులో ఉన్న ఏఎన్ఎం , ఎం ఎల్ హెచ్ పి ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ , ఓరల్ క్యాన్సర్, స్క్రీనింగ్ చేయించుకుని ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ (అభా కార్డు)జనరేట్ చేయించుకుని ఎన్సిడి పోర్టల్లో లింక్ చేయించుకొనగలరు. నిర్ధారణ అయిన హైపర్ టెన్షన్ డయాబెటిస్ కేసులకు సంబంధిత ఆరోగ్య కేంద్రాల యందు ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరుగుతున్నది. అనుమానిత బెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ ఉన్నవారిని జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న డే కేర్ క్యాన్సర్ సెంటర్ కు రిఫర్ చేయడం జరుగుతుంది. అక్కడ పరీక్షించి నిర్ధారించి నిర్ధారణ అయిన కేసులకు హైదరాబాద్ నందున్న ఎం ఎన్ జే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నందు ఉచితంగా చికిత్స అందివ్వడం జరుగుతుంది. ప్రజలందరూ వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమం నందు ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేసుకునే విధంగా సహకరించగలరాని. డాక్టర్ రామచంద్రరావు, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి వనపర్తి జిల్లా కోరారు.

## సినిమా షూటింగ్ బంద్..

**టీ మీడియా, జూన్ 8,హైదరాబాద్:**
రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణంపై సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిత్ర పరిశ్రమకు ఆయన మరణం తీరని లోటు అని వ్యాఖ్యానించారు. మీడియా సహా పలు రంగాల్లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించి, ప్రజలకు సేవ చేసిన ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివదేహాన్ని కడసారి చూసి, నివాళులు అర్పించారు. ప్రముఖ నటులు మోహన్ బాబు, నరేశ్, కల్యాణ్ రామ్, సాయికుమార్, దర్శకులు రాఘవేంద్రరావు, రాజమౌళి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కీరవాణి తదితరులు ఫిల్మ్ సిటీకి చేరుకున్నారు. కాగా, రామోజీరావు మరణంపై తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి విచారం వ్యక్తం చేసింది. సినిమా రంగానికి ఆయన చేసిన సేవలను



గుర్తుచేసుకుంటూ సంతాపం ప్రకటించింది. రామోజీరావు మృతికి సంతాపంగా ఆదివారం సినిమా షుటింగ్ లు అన్నీ నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు నిర్మాతల మండలి శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.

## కల్తీ ఫుడ్ పై అధికారుల కొరడా

- **అరోమా రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడుల**
- **లేబల్ లేని నూడుల్స్ ప్యాకెట్లు, బిర్యానీ, మాంసం సీజ్**


**టీ మీడియా, జూన్ 8,నిజామాబాద్ :**
చూస్తే నోరూరె.. తింటే కంగారే.. అన్నచందంగా తయారైంది నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్టారెంట్ల పరిస్థితి. శనివారం నిజామాబాద్ నగరంలోని కల్తీ ఫుడ్ పై అధికారులు కొరడా ఝులిపించారు. ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు, కంట్రోలర్ నగరంలోని పలు హోటళ్లపై దాడులు నిర్వహించారు. నగరంలోని హైదరాబాద్ రోడ్డు వద్ద గల అరోమా రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అరోమా రెస్టారెంట్ వంటశాలను పూర్తిగా పరిశీలించారు. ఈ దాడిలో నిలువ ఉంచిన చికెన్, ఫిష్ మాంసం, కలరు వాడిన బిర్యానీ, అధికారులు స్వాధీనం చేసు కుని చెత్తబుట్టలో వేశారు. అదేవిధంగా నగరంలోని పలు రెస్టారెంట్లను కూడా అధికారులు తనిఖీలు చేపట్టారు.






## రామోజీరావుకు మంత్రి పొన్నం, స్పీకర్ నివాళి


**టీ మీడియా, జూన్ 8,హైదరాబాద్:**
రామోజీ ఫిల్మ్ సిటీలో ఉంచిన రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్ . దివంగత రామోజీరావు భౌతికకాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు.. ఆలాగే స్పీకర్ గడ్డం శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లు కూడా హజరై నివాళులర్పించారు.




## మహానంది దేవస్థానానికి ఎయిర్ కండిషనర్ విరాళం

- **దాతలను అభినందించిన ఈవో**

**టీ మీడియా, జూన్ 08, మహానంది:**
మహానంది దేవస్థానానికి సుమారు రూ. 50,000 వేల విలువ గల ఎయిర్ కండిషనర్ ను భక్తులు విరాళంగా అందజేశారు. శనివారం కడప జిల్లాకు చెందిన సి ఆర్ ఐ. సునీల్,వెంకటలక్ష్మమ్మ,జయంత్,దినేష్ కుమార్ లు 50,000 వేల రూపాయల విలువగల ఎయిర్ కండిషనర్ ను ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. దాతలను ఈవో అభినందించి, శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రమాదాలకు చిరునామాగా ఎండిపోయిన చెట్టు..

- **భయాందోళనలో వాహనదారులు..**
- **అధికారులు స్పందించండి ..**

**టీ మీడియా, జూన్ 08, మహానంది:**
మహానంది మండలం ఆర్.ఎస్. గాజుల పల్లె రైల్వే స్టేషన్ రహదారి నుంచి మహానందికి వెళ్లే మార్గంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం సమీపంలో ఎండిపోయిన చెట్టు కొమ్మలు ఏపుగా, రోడ్డు వైపు వాలి వుందని వాహనదారులు తెలిపారు. అటువైపుగా వెళ్ళు వాహనదారులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో బలమైన ఈదురు గాలులు వీచినప్పుడు, రహదారి గుండా ప్రయాణించే నాలుగు చక్రాల వాహనదారులు, ద్విచక్ర వాహనదారులపై, ప్రమాదవశాత్తు ఆ చెట్టు కొమ్మలు విరిగిపడి గాయాలయ్యే ప్రమాదాలు పొంచి ఉన్నాయని, వాహనదారులు వాపోతున్నారు. ఎండిపోయిన చెట్టు రహదారి పక్కన ప్రమాద భరితంగా ఉందని, వాహనదారులు ప్రయాణించేటప్పుడు, చెట్టు రోడ్డుపై పడే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి తక్షణమే ఎండిపోయిన చెట్టు కొమ్మలను తొలగించాలని, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, కోరుతున్నారు.



# రామోజీరావుకి చంద్రబాబు దంపతుల నివాళులు

**టీ మీడియా, జూన్ 8,హైదరాబాద్:**
ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు భౌతికకాయానికి టీడీపీ అధినేత చంద్రబాబు దంపతులు నివాళులర్పించారు. ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న చంద్రబాబు.. తన సతీమణి భువనేశ్వరితో కలిసి ఫిల్మ్‌సిటీకి వెళ్లారు. అక్కడ రామోజీరావు పార్థివదేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కాసేపు మౌనం పాటించారు. అనంతరం రామోజీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రామోజీ రావు భార్య రమాదేవి, కుమారుడు, ఈనాడు ఎండీ కిరణ్, ఆయన భార్య శైలజా కిరణ్, ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి సహా ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# చేప ప్రసాదం పంపిణీలో విషాదం

- క్యూ లైన్‌లో నిలబడ్డ వ్యక్తి మృతి

**టి మీడియా, జూన్ 8,నాంపల్లి:**
చేప ప్రసాదం పంపిణీలో విషాదం చోటుచేసుకుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్ నిలబడ్డ వ్యక్తి సొమ్మసిల్లి కిందికి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి మఅతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లావాసిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతిని కుటుంబ సభ్యులకు ఈ ఘటనపై సమాచారం ఇచ్చేందుకు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. నాంపల్లిలో నిన్న సాయంత్రం నుంచే చేప మందు కోసం నాంపల్లి ఎగ్జిబిషనల్ కు పెద్ద సంఖ్యలో తెలుగు రాష్ట్రాల ప్రజలు తరలి వచ్చారు. టోకన్ల కోసం క్యూ లైన్లో నిలబ్బారు. అయితే చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడిన వ్యక్తి ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో అక్కడున్న వారు తట్టి లేపిన ఆ వ్యక్తిలో చలనం లేకపోవడంతో స్థానికులు అక్కడే వున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న మహిళా పోలీసు స్పృహతప్పిన వ్యక్తిపై నీళ్లు



చెల్లింది.వ్యక్తి స్పందించలేదు. సీపీఆర్ చేసిన ఫలితం కనిపించకపోవడంతో అంబులెన్స్ ను పిలిపించారు. వెంటనే అక్కడి నుంచి కేర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. అయితే సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తితో ఎవరు వచ్చారు? నిజామాబాద్ నుంచి ఆ వ్యక్తి ఒక్కడే వచ్చాడా? అనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే చేప మందుతో ఆస్తమా లేకుండా చేసుకుందామని వచ్చిన వ్యక్తి కానరాని లోకానికి వెళ్లిపోయాడు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు వస్తే.. వ్యక్తే మృత్యువాత పడ్డాడని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తి మృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేదనిపిస్తే వారు నిలబడిన చోటే సేదతీరాలని తెలిపారు. క్యూ లైన్ ల్లో నిలబడివారు జాగ్రత్తగా వుండాలని కోరారు. అయితే హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం ఇవాళ, రేపు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.



# రామోజీరావు మృతి పట్ల టిడిపి నాయకుల సంతాపం

**టీ మీడియా, జూన్ 8,సిరివెళ్ల :**
ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టీడీపీ నాయకులు వి.మహేష్ తెలిపారు.శనివారం సిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామంలో టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రామోజీరావు పత్రికా రంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారని పత్రికా, సిని ,వ్యాపార ,రంగాలపై చెరగని ముద్ర వేశారని. అలాగే పాత్రికేయులకు దిక్సూచిగా, పత్రికా రంగంలో ఎలా మెలగాలి అక్షర క్రమంలో వచ్చే ఎన్నో ఉడుదుడుకులను ఎలా అధిగమించాలని, పాత్రికేయ రంగానికి తెలిపిన మహోన్నత వ్యక్తి రామోజీరావుగారని అన్నారు.అంతేకాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి ఏ పేరు పెట్టాలి. అనే సందర్భంలో రామోజీరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి అమరావతి అని నామకరణం చేసింది కూడా, రామోజీ గారే అని ఆయన తెలిపారు. అటువంటి మహోన్నత మైనటువంటి, రామోజీరావు స్వర్గస్తులైన సందర్భంగా, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, మహాదేవపురం తెలుగుదేశం పార్టీ తరపున నివాళులు అర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శంకర్ ,పోల్ రాజు, బ్రహ్మం ,చిన్న, నాగేంద్ర ,మా భాష ,కోటలింగం, తిమ్మయ్య, శివన్న, కాశయ్య, సుబ్బరాయుడు ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# రామోజీరావుకి బిఆర్ఎస్ ఘన నివాళులు

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
ఈనాడు పత్రికాధిపతి,పారిశ్రామికవేత్త రామోజీరావు మరణం తీరని లోటని అన్నారు.వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,కౌన్సిలర్ నాగన్న యాదవ్, నందిమల్ల. రమేష్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,నాయకులు స్టార్.రహీమ్, చిట్యాల.రాము, యుగంధర్ రెడ్డి, వజ్రాల.రమేష్,అంజన్న తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ జర్నలిస్టులను అందించిన అక్షర యోధుడు

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
రామోజీరావు మరణం పట్ల సమాజానికి తీరని లోటు . అని టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రామోజీరావును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన మృతి తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని ఆయన అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు కు దక్కుతుందన్నారు. రామోజీరావు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రికా నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడపడం, ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు అని కొనియాడారు.

# సుందిళ్ల బ్యారేజీ మరమ్మతు పనులను పరిశీలించిన జస్టిస్ చంద్రఘోష్

**టీ మీడియా, జూన్ 8, పెద్దపల్లి :**
తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టుల్లో బ్యారేజీల వైఫల్యాలపై విచారణ జరుపుతున్న ఆ కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం వద్ద ఉన్న పార్వతి బ్యారేజీ (సుందిళ్ల)ని పరిశీలించారు. బ్యారేజీ వద్ద జరుగుతున్న మరమ్మతులను పరిశీలించారు. పనుల వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహాస్వామి దేవాలయంలో చంద్రఘోష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంపై విచారణ చేపట్టేందుకు చంద్రఘోష్ శుక్రవారం రాత్రే పెద్దపల్లి జిల్లాకు చేరుకున్నారు. రామగుండంలోని ఎన్టీపీసీ అతిథి గృహంలో బస చేశారు. ఇవాళ బ్యారేజీల సందర్శనకు వెళ్లారు.



# భార్యతో గొడవ.. కిరోసిన్ పోసి ఇంటిని కాల్చేసిన భర్త

**టీ మీడియా, జూన్ 8,తంగళ్లపల్లి :**
దంపతుల మధ్య మొదలైన ఓ చిచ్చు వారు ఉంటున్న ఇంటినే కాల్చేసింది. భార్యతో గొడవ కావడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓ భర్త కిరోసిన్ పోసి ఏకంగా ఇంటికే నిప్పు పెట్టాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌కు చెందిన బాల పోశయ్య, రాజేశ్వరి దంపతులు శనివారం మధ్యాహ్నం గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన భర్త పోశయ్య ఇంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ఒక్కసారిగా ఇంటికి మటలు అంటుకోవడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. కాగా, ఈ ఘటనలో భార్యాభర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యింది.



# భవిష్యత్తులో ఇండియా కూటమి ప్రభుత్వం

- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

**టీ మీడియా, జూన్ 8,కోల్‌కతా:**
ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీఅన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నప్పటికీ బీజేపీ అప్రజాస్వామికంగా, అక్రమంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి విమర్శించారు. కొత్తగా ఎన్నికైన టీఎంసీ ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలతో మమతా బెనర్జీ శనివారం సమావేశమయ్యారు. లోక్‌సభలో పార్టీ అనుసరించే వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే) ప్రభుత్వం మనుగడపై సందేహాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఏం జరుగుతుందో అన్నది తమ పార్టీ ఎదురు చూస్తుందని, వేచి ఉంటుందని అన్నారు.కాగా, దేశానికి మార్పు అవసరమని, దేశం మార్పు కోరుకుంటోందని మమతా బెనర్జీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తీర్పు ఈ మార్పు కోసమే అని అన్నారు. 'మేం వేచి ఉన్నాం. పరిస్థితిని గమనిస్తున్నాం. ఎన్నికల తీర్పు మోదీకి వ్యతిరేకంగా ఉంది. కాబట్టి ఆయన ఈసారి ప్రధాని కాకూడదు. వేరొకరు ప్రధాని పదవి చేపట్టేందుకు అనుమతించాలి' అని మీడియాతో అన్నారు.మరోవైపు బీజేపీ అప్రజాస్వామికంగా, చట్టవిరుద్ధంగా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని మమతా బెనర్జీ విమర్శించారు. అందుకే కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి తమ పార్టీ హాజరుకాదని తెలిపారు. 'ఈ రోజు ఇండియా బ్లాక్ ప్రభుత్వం ఏర్పడకపోవచ్చు. కానీ రేపు అది సాధ్యం కావచ్చు. మరికొంత కాలం వేచి ఉందాం' అని అన్నారు. కేంద్రంలో ఏర్పడే అస్థిర, బలహీన ప్రభుత్వం అధికారం కోల్పోతే తాను సంతోషిస్తానని వ్యాఖ్యానించారు.





# మహానందిలో కర్నూలు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ పూజలు

**టీ మీడియా, జూన్ 08, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని కర్నూలు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కె.మధుసూదన్ రావు కుటుంబ సమేతంగా శనివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహానంది డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# రామోజీరావు మృతిపట్ల చింతిస్తూ ఆర్కేపీలో బిజెపి నాయకులు ఘన నివాళులర్పించారు

**టీ మీడియా, జూన్ 08, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం చెరుకూరి రామోజీరావు మృతికి చింతిస్తూ బిజెపి కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థ చైర్మన్ రామోజీరావు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.ఆయన పత్రికా రంగాన్ని అనేక వ్యాపార రంగాల్లో ముందుకు సాగిస్తూ, నలుగురికి సహాయపడుతూ రామోజీ గ్రూప్ ఆఫ్ సంస్థ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించినటువంటి గొప్ప మహనీయుడు.అలాంటి గొప్ప వ్యక్తి మనకు ఇక లేడని చింతిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ,మాసు సత్యనారాయణ,సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్, ఠాగూర్ దన్ సింగ్,దండు రాజేందర్,ఎల్లేష్,దేవేందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :..................................................

ప్రస్తుత నివాసం :..............................చదువు :...........................

సెల్ నెంబర్ :..........................................